## క్లుప్తంగా

### మంత్రి పెద్దిరెడ్డిని కలిసిన ఎస్వీయూ వీసీ


మంత్రికి పుష్పగుచ్ఛం అందిస్తున్న వీసీ శ్రీకాంత్‌రెడ్డి

**తిరుపతి సిటీ:** ఎస్వీయూ నూతన వీసీగా బాధ్యతలు చేపట్టిన వి.శ్రీకాంత్‌రెడ్డి శుక్రవారం రాష్ట్ర అటవీ శాఖ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డిని మారుతీనగర్‌లోని ఆయన క్యాంప్ కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మంత్రికి ఆయన పుష్పగుచ్ఛం అందించి ధన్యవాదాలు తెలిపారు. వర్సిటీ అభివృద్ధికి కృషి చేయాలని మంత్రి ఈ సందర్భంగా వీసీకి సూచించారు.

### అమ్మవారి సేవలో నటి శ్యామల



**తిరుచానూరు(చంద్రగిరి):** శ్రీపద్మావతి అమ్మవారిని సినీ నటి శ్యామల కుటుంబ సభ్యులతో కలసి శుక్రవారం దర్శించుకున్నారు. ఆలయం వద్దకు చేరుకున్న ఆమెకు ఆలయ అధికారులు స్వాగతం పలికి ప్రత్యేక దర్శన ఏర్పాట్లను చేశారు. ముందుగా ఆలయ ధ్వజస్తంభం వద్ద మొక్కుకుని అమ్మవారి మూలమూర్తిని దర్శించుకున్నారు. దర్శనానంతరం ఆలయ ఆశీర్వాద మండపంలో వేద పండితులు ఆశీర్వచనం పలు క గా,అధికారులు తీర్థ ప్రసాదాలను అందజేశారు.

### పరంఫేవర్స్ రోడ్డు పనుల పరిశీలన


రోడ్డు పనులను పరిశీలిస్తున్న కమిషనర్

**తిరుపతి తుడా:** రహదారుల నిర్మాణంలో నూతన టెక్నాలజీతో నిర్మిస్తున్న పరంఫేవర్స్ రోడ్డు నిర్మాణ పనులను శుక్రవారం కమిషనర్ హరిత పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తిరుపతి మునిసిపల్ కార్పొరేషన్ పరిధిలోని ఆరో డివిజన్ నవోదయ కాలనీలో 330 మీటర్ల పొడవుతో ఆధునిక టెక్నాలజీతో రోడ్డును నిర్మిస్తున్నట్లు తెలిపారు. పరంఫేవర్స్ టెక్నాలజీతో నిర్మిస్తున్న ఈ రోడ్డుపై వర్షం నీరు కూడా నిలబడదని, మొత్తం నీరు రోడ్డులో ఇంకిపోవడంతో సమీప ప్రాంతాల్లో భూగర్భ జలాలు నిల్వ ఉండేందుకు ఎక్కువ అవకాశం వుందన్నారు. మునిసిపల్ ఇంజనీర్ చంద్రశేఖర్, డీఈ సంజీవ్ ఉన్నారు.

### యూటీఎఫ్ క్యాలెండర్, డైరీ ఆవిష్కరణ


క్యాలెండర్, డైరీని ఆవిష్కరించిన నాయకులు

**పాకాల:** ఎమ్మార్సీ కేంద్రం వద్ద ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ డైరీ, క్యాలెండర్‌ని ఎంఈఓ బాబ్జీ, ఎంఈఓ-2 లింగయ్య చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా శుక్రవారం యూటీఎఫ్ నాయకులు మాట్లాడుతూ ఉపాధ్యాయ సమస్యలపై నిత్యం పోరాడు తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో యూటీఎఫ్ కోశాధికారి పత్తిపాటి రమేష్ నాయుడు, మండల ప్రధాన కార్యదర్శి గుడిపల్లి శ్రీధర్‌రెడ్డి, గౌరవాధ్యక్షుడు ఎం.మోహన్, కోశాధికారి రమేష్, బాలసుబ్రమణ్యం, రాజేష్, మురళీధర్, తులసీ, కుసుమ, ధనలక్ష్మి, రజనీప్రియ, ఈశ్వర్‌నాయుడు పాల్గొన్నారు.

### తిరుమల ఏఎస్పీగా శివరామిరెడ్డి

**తిరుపతి క్రైమ్:** తిరుమల ఏఎస్పీగా శివరామిరెడ్డి నియమిస్తూ రాష్ట్ర డీజీపీ శుక్రవారం ఉత్తర్వులు జారీ చేశారు. ఈయన గతంలో టీటీడీ ఏవీఎస్ఓగా, తిరుమల డీఎస్పీగా కూడా పనిచేశారు. ఇదిలా ఉంటే తిరుమల ఏఎస్పీగా ఉన్న మునిరామయ్య బదిలీ అవడంతో గత కొంత కాలంగా ఖాళీగా ఉంది.

### భక్తితత్వాన్ని వ్యాప్తి చేయాలి


మహాభాగవతం సంపుటి ఆవిష్కరణ

**తిరుపతి సిటీ:** భక్తితత్వాన్ని నలు దిశలా వ్యాప్తి చేయాలని టీటీడీ జేఈఓ సదాభార్గవి పిలుపునిచ్చారు. శుక్రవారం ఎస్వీ ఆర్ట్స్ కళాశాల సమావేశ మందిరంలో శ్రీమహాభాగవతం-భక్తితత్వం అనే అంశంపై రెండు రోజులపాటు జరిగే జాతీయ సదస్సుకు ఆమె ముఖ్యఅతిథిగా హాజరై, ప్రారంభించారు. బెంగుళూరు యూనివర్సిటీ ప్రొఫెసర్ కొలకలూరి ఆశాజ్యోతి విద్యార్థులకు మహాభాగవతంలోని కీలక అంశాలను వివరించారు. జేఈఓ సదాభార్గవిని సదస్సుకు హాజరైన అతిథులను సత్కరించి జ్ఞాపికను అందజేశారు. టీటీడీ డీఈఓ ఎం.భాస్కరరెడ్డి ఎస్వీ ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపల్ నారాయణమ్మ, ఎస్వీ డబ్ల్యూ కళాశాల ప్రిన్సిపల్ మహదేవమ్మ, ఎస్ భీమన్న, మల్లికార్జునరావు పాల్గొన్నారు.

# ప్రజా సేవకులుగా పనిచేయాలి

- మారుతీనగర్‌లో వైఎస్‌ఆర్ సీపీ కార్యాలయం ప్రారంభం
- ప్రారంభించిన టీటీడీ చైర్మన్, తిరుపతి ఎమ్మెల్యే భూమన కరుణాకరరెడ్డి


మారుతీనగర్ నూతన కార్యాలయంలో టీటీడీ చైర్మన్, తిరుపతి ఎమ్మెల్యే భూమన కరుణాకరరెడ్డి పూజలు

**తిరుపతి మంగళం:** నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజాసేవకులుగా పనిచేయాలని టీటీడీ చైర్మన్, తిరుపతి ఎమ్మెల్యే భూమన కరుణాకరరెడ్డి సూచించారు. తిరుపతి 18వ డివిజన్ మారుతీనగర్‌లో నూతనంగా ఏర్పాటు చేసిన వైఎస్‌ఆర్ సీపీ కార్యాలయాన్ని ఎమ్మెల్యే భూమన కరుణాకరరెడ్డి, మేయర్ డాక్టర్ శిరీష, డిప్యూటీ మేయర్ భూమన అభినయ్‌రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా కరుణాకరరెడ్డి మాట్లాడుతూ నగర ప్రజల సమస్యల పరిష్కారంతోపాటు సంక్షేమ పథకాలు, అభివృద్ధిని అందించేందుకు నగరంలోని నాలుగు దిక్కులలో పార్టీ కార్యాలయాలను ఏర్పాటు చేసి స్థానిక కార్పొరేటర్లు, నాయకులు అందుబాటులో ఉంచామన్నారు. ప్రజలకు ఏ చిన్న సమస్య వచ్చినా ఎమ్మెల్యేగా తన వద్దకో, కార్పొరేటర్ల ఇళ్ల వద్దకో వెళ్లాల్సిన అవసరం లేకుండా ప్రతి ఒక్కరికి అందుబాటులో పార్టీ కార్యాలయాలను ఏర్పాటు చేశామన్నారు. జగనన్న అధికారంలోకి వచ్చాక ప్రజల వద్దకే పాలన తీసుకొచ్చారని గుర్తు చేశారు. ఇప్పటికే సచివాలయ వ్యవస్థ ద్వారా ప్రజల అవసరాలు, సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తున్నారన్నారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు నిత్యం ప్రజల్లోనే ఉండి వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నారన్నారు. కార్పొరేటర్ శేఖర్‌రెడ్డి, పార్టీ నాయకులు వెంకటమునిరెడ్డి, హరిప్రసాద్‌రెడ్డి, కార్యకర్తలు పాల్గొన్నారు.

## గడప గడపకు అభివృద్ధి


ముండ్లపూడి గ్రామంలో గడప గడపకు వెళ్లి సంక్షేమ పథకాలను వివరిస్తున్న చెవిరెడ్డి లక్ష్మి

**తిరుపతి రూరల్:** కష్టం వస్తే అండగా నిలవడం.. అడగకుండానే అన్నీ ఇవ్వడం.. అడిగిన వెంటనే అభివృద్ధి పనులు చేయడం.. ఒక్క చెవిరెడ్డి కుటుంబానికే సాధ్యం.. ఏ నాయకుని నుంచి అయినా ఇంతకన్నా ఏమి కోరుతాం.. జగనన్న పాలనలో అందుతున్న సంక్షేమ పథకాలతో తాము ఎంతో సంతోషంగా ఉన్నామంటూ ముండ్లపూడివాసులు ఆనందం వ్యక్తం చేశారు. తిరుపతి రూరల్ మండలం ముండ్లపూడి పంచాయతీలో ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి సతీమణి చెవిరెడ్డి లక్ష్మి శుక్రవారం గడప గడపకు ఆత్మీయ పలకరింపు కార్యక్రమాన్ని నిర్వహించారు. గడప గడపకు వెళ్లి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చేపట్టిన సంక్షేమ కార్యక్రమాలు, ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి, తుడా చైర్మన్ చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి చేసిన అభివృద్ధి, సేవా కార్యక్రమాలను కరపత్రాల ద్వారా వివరించారు. ప్రతి గడపలో హారతి పట్టి స్వాగతం పలికిన మహిళలు ఆమెను ఆప్యాయంగా పలకరించారు. రానున్న ఎన్నికల్లో చంద్రగిరి వైఎస్‌ఆర్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తున్న మోహిత్‌రెడ్డిని ఆదరించాలని లక్ష్మి విజ్ఞప్తి చేశారు. ఎమ్మెల్యే చెవిరెడ్డి సహకారంతో గ్రామంలో దాదాపు రూ.8.20 కోట్ల అభివృద్ధి పనులు చేశారని, ఆయన మేలును మరవలేమని స్థానికులు చెవిరెడ్డి లక్ష్మి ఎదుట చెప్పారు. తమ గ్రామం, వీధిలో జరిగిన మేలును ఆమెకు చూపిస్తూ సంతోషం వ్యక్తం చేశారు. రాజకీయాలకు, పార్టీలకు అతీతంగా గ్రామంలో సంక్షేమం, అభివృద్ధి పనులు జరిగాయని ఆనందం వ్యక్తం చేశారు. అర్హతే ప్రామాణికంగా తీసుకుని సంక్షేమ పథకాలు ఇచ్చిన ఘనత ఒక్క జగనన్నకు మాత్రమే ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ వాసు, సర్పంచ్ సూరి, మాజీ సర్పంచ్ వెంకటరాముడు, నాయకులు పాల్గొన్నారు.

## శిల్పారామంలో 1న ఆంగ్ల సంవత్సరాది వేడుకలు

**తిరుచానూరు(చంద్రగిరి):** ప్రతి సంవత్సరంలాగే ఆంగ్ల నూతన సంవత్సర వేడుకల కోసం శిల్పారామం తిరుపతి వివిధ రకాల సాంస్కృతిక కార్యక్రమాలతో నగర ప్రజలను అలరించడానికి అన్ని ఏర్పాట్లు పూర్తి చేస్తున్నట్లు ఏఓ ఖాదర్‌వల్లీ తెలిపారు.

ఈ సందర్భంగా శుక్రవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ... శాస్త్రీయ నృత్యం, సినీ నృత్యాలు, కామెడీ స్కిట్స్, జానపద కళారూపాలు సాయంత్రం 3 గంటల నుండి ప్రదర్శించడం జరుగుతుందన్నారు. దీంతో పాటు జబర్దస్త్ కామెడీ కళాకారుడు సునామీ సుధాకర్, నెల్లూరుకి చెందిన భూమిక బృందం సినీ నృత్యాలు, విన్నర్ సంస్థ ఆధ్వర్యంలో ఫ్యాషన్ షో, మ్యాజిక్ షో, గాయకుల గాత్రకచ్చేరి తదితర ప్రత్యేక కార్యక్రమాలతో అలరించనున్నట్లు తెలిపారు. ఇవే కాకుండా తిరుపతి, నెల్లూరుకి చెందిన 10 బృందాలు వారి నృత్యాలతో నగర ప్రజలకు వినోదాన్ని పంచుతారన్నారు.

# చంద్రగిరి గెలుపు జగనన్నకు తొలికానుక


మోహిత్‌రెడ్డికి మంగళ హారతులు పడుతున్న మహిళలు

- పేదరిక నిర్మూలనకే సంక్షేమ పథకాలు
- వైనాట్ 175
- తుడా చైర్మన్ చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి

**పాకాల:** రాబోయే ఎన్నికల్లో జగనన్నకు చంద్రగిరి గెలుపును తొలి కానుకగా అందిద్దామని తుడా చైర్మన్, చంద్రగిరి వైఎస్‌ఆర్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి తెలిపారు. శుక్రవారం మండలంలోని దామలచెరువు పంచాయతీలో గడపగడపకు మహా పాదయాత్ర కార్యక్రమంలో భాగంగా తమ గ్రామానికి చేరుకున్న మోహిత్‌రెడ్డికి గ్రామస్తులు ఆత్మీయ స్వాగతం పలికారు. బాణసంచా కాల్చి, పూలవర్షంతో మేళతాళాల మధ్య ఘనంగా స్వాగతం పలికారు. గ్రామంలోని మహిళలు మంగళ హారతులు పట్టి, గుమ్మడి కాయతో దిష్టి తీసి ఆప్యాయంగా పలకరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ 2024 ఎన్నికల్లో వైఎస్‌ఆర్ సీపీ 175కు 175 స్థానాల్లో విజయం సాధిస్తుందని ధీమా వ్యక్తం చేశారు. సీఎం జగనన్న పార్టీలకు అతీతంగా అందజేసిన సంక్షేమ పథకాలు పార్టీకి ప్రజలను మరింత దగ్గర చేసిందన్నారు. పంచాయతీలోని మొరవపల్లి, కాకర్లవారిపల్లి, మొరవపల్లి మాదిగ వాడ, హరిజనవాడ, బండకాడపల్లి, వడ్డిపల్లి, పోలిశెట్టిగారిపల్లి ఎస్టీ కాలనీ, పత్తిపాటివారిపల్లి, హరిజనవాడ, పోలిశెట్టివారిపల్లి హైస్కూల్ గ్రామాల్లో గడపగడపకు మహాపాదయాత్ర కార్యక్రమాన్ని నిర్వహించారు.


వరి పంటకు మందు కొడుతున్న తుడా చైర్మన్ చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి

**నీరాజనం**

ప్రతీపల్లెలో చెవిరెడ్డి మోహిత్‌రెడ్డికి అపూర్వ స్వాగతం లభించింది. ప్రజల నుంచి సమస్యలు తెలుసుకుంటూ వాటిని అక్కడికక్కడే పరిష్కరిస్తూ ఆయన ముందుకు సాగారు. పంచాయతీలోని మొరవపల్లి గత 30 ఏళ్లగా టీడీపీకి సానుకూలంగా నిలిచిందని, ప్రస్తుతం ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి చేసిన అభివృద్ధిని చూసి వైఎస్‌ఆర్ సీపీకి మద్దతుగా నిలవడం సంతోషంగా ఉందని తెలిపారు. ఎంపీపీ లోకనాథం, కన్వీనర్ నంగా నరేష్‌రెడ్డి, స్టేట్ ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్ వల్లివేడు విక్రమ్‌రెడ్డి, స్టేట్ బీసీ కార్పొరేషన్ డైరెక్టర్ రఘుపతి, డివిజన్ అధ్యక్షులు భాస్కర్‌నాయుడు, హరిప్రసాద్‌రెడ్డి, కపిలేశ్వర్‌రెడ్డి, రహీం, ఖాజామస్తాన్, హసీనా, జ్యోతిరెడ్డి, సర్పంచ్ సునీత, వైస్ సర్పంచ్ ఇమ్రాన్, శివప్రసాద్, ధనుంజయరెడ్డి, కృష్ణారెడ్డి, అల్తాఫ్, వినాయక, లోకేష్, నాగూర్, మనోహర్‌రెడ్డి, బాబు పాల్గొన్నారు.

# సంక్షేమ సారథి వెంటే.. మేమంతా..


సంక్షేమ జాబితాను అందిస్తున్న చెవిరెడ్డి హర్షిత్‌రెడ్డి

**చంద్రగిరి:** మేమంతా.. సంక్షేమ సారథి జగనన్న వెంటే ఉంటామని, మరోసారి జగనన్నను ముఖ్యమంత్రిగా చూడడమే తమ లక్ష్యం అంటూ పల్లె జనం బహిరంగంగా ప్రకటించారు. మండల పరిధిలోని కొటాల పంచాయతీ పుల్లయ్య గారి పల్లి, బందార్లపల్లి గ్రామాల్లో శుక్రవారం ఎంపీపీ హేమేంద్రకుమార్ రెడ్డి ఆధ్వర్యంలో డివిజన్ అధ్యక్షుడు అగరాల దేవారెడ్డితో కలసి చెవిరెడ్డి హర్షిత్‌రెడ్డి గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రతి గడపలో చెవిరెడ్డి హర్షిత్‌రెడ్డికి అపూర్వ స్వాగతం పలికిన మహిళలు తమ గ్రామానికి ఎమ్మెల్యే చెవిరెడ్డి చేసిన అభివృద్ధి పనులపై సంతృప్తి వ్యక్తం చేశారు. కరోనా సమయంలో ఎమ్మెల్యే చెవిరెడ్డి చేసిన మేలును గుర్తు చేసుకున్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రతి ఇంటికీ క్రమం తప్పకుండా వస్తున్నాయా లేదా అన్న ప్రశ్నకు వలంటీర్లు బాగానే పనిచేస్తున్నారని హర్షం వెలిబుచ్చారు. గతంలో ఎన్నడూ లేని విధంగా సంక్షేమ పథకాలతో అద్భుతమైన పాలన అందిస్తూ జన హృదయ నేతగా జగనన్న సుస్థిర స్థానం పొందారని అక్కడి ప్రజలు స్పష్టం చేశారు.

**గ్రామ దేవతలకు ప్రత్యేక పూజలు**

గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమానికి ముందు చెవిరెడ్డి హర్షిత్‌రెడ్డి ఆయా గ్రామాల్లో గ్రామ దేవతలకు ప్రత్యేక పూజలు చేశారు. అరు బయట, రచ్చబండలపై సేద తీరుతున్న వృద్ధులు, చిన్నారులను ఆప్యాయంగా పలకరిస్తూ వారి బాగోగులు తెలుసుకోవడంపై స్థానిక ప్రజల నుంచి హర్షిత్‌రెడ్డికి విశేష స్పందన లభించింది. ప్రతి ఇంటి వద్దకు వెళ్లి లబ్ధిదారులకు సంక్షేమ జాబితాను అందించారు. అభివృద్ధి, సంక్షేమం యథావిధిగా కొనసాగాలంటే వచ్చే ఎన్నికల్లో తన అన్నయ్య చెవిరెడ్డి మోహిత్‌రెడ్డిని ఎమ్మెల్యేగా ఆశీర్వదించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ చిల్లకూరి యుగంధర్‌రెడ్డి, సర్పంచ్ గంగులమ్మ, ఉప సర్పంచ్ గిరి నాయుడు, తహసీల్దార్ శిరీష, ఎంపీడీఓ బాలాజీ నాయక్, ఈఓపీఆర్డీ శశిరేఖ, ఎంపీటీసీ మధు, మట్టా మధుసూదన్‌రెడ్డి, పంచాయతీ అధ్యక్షుడు విరుపాక్షి ప్రసాద్‌రెడ్డి, నాయకులు మురళి నాయుడు, రాఘవుల నాయుడు, మేడసాని బేబి, మేడసాని ప్రవీణ్ నాయుడు, మునికృష్ణ, రమేష్ రెడ్డి, ఐతేపల్లి శ్రీధర్, మురళి, పసల నాగరాజు పాల్గొన్నారు.

## ఆడుదాం ఆంధ్రాలో సత్తా చాటుదాం..


యువతకు కిట్లు అందజేస్తున్న వైఎస్‌ఆర్ సీపీ ఇన్‌చార్జ్ లక్ష్మీనారాయణ, కార్యదర్శి రాజేష్ తదితరులు

**తిరుపతి మంగళం:** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ఆడుదాం ఆంధ్రా క్రీడల్లో మంగళంలోని యువత సత్తా చాటుదామని రణధీర్‌పురం పంచాయతీ వైఎస్‌ఆర్ సీపీ ఇన్‌చార్జ్ లక్ష్మీనారాయ ణ పిలుపునిచ్చారు. మంగళం జెడ్పీ హైస్కూల్లో శు క్రవారం ఆడుదాం ఆంధ్రా క్రీడలను పంచాయతీ కార్యదర్శి రాజేష్, లక్ష్మీనారాయణ, ఉపసర్పంచ్‌లు బైరెడ్డి రమేష్, మల్లెమొగ్గల ఉమాపతి, అధ్యక్షులు రజాక్, మహ్మద్‌కాసీమ్ ప్రారంభించారు. మంగళం ట్రెండ్స్ క్రీడామైదానంలో యువత, విద్యార్థులకు కోకో, క్రికెట్, వాలీబాల్, బ్యాడ్మింటన్, కబడ్డీ పోటీ లు నిర్వహించారు. ఈ సందర్భంగా లక్ష్మీనారాయ ణ మాట్లాడుతూ చంద్రగిరి నియోజకవర్గంలో ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి, తుడా చైర్మన్ చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి భారీ ఎత్తున క్రీడలు నిర్వహించి యు వతను ప్రోత్సహించిన విషయం తెలిసిందేనన్నా రు. వార్డు సభ్యులు సతీష్, మురళి, భాస్కర్, సోమ శేఖర్‌రెడ్డి, సురేంద్ర, చెంగల్రాయులు, నాగమణి పాల్గొన్నారు.

## మహిళా సాధికారతే లక్ష్యం


విద్యార్థినులకు స్పోర్ట్స్ కిట్లను అందిస్తున్న బ్యాంకు ప్రతినిధులు

**తిరుపతి(అలిపిరి):** మహిళా సాధికారతే యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ప్రధాన లక్ష్యమని.. ప్రతిఒక్కరూ బ్యాంకు సేవలను సద్వినియోగం చేసుకోవాలని యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా రీజనల్ మేనేజర్ రాంప్రసాద్ అన్నారు. శుక్రవారం శ్రీ పద్మావతి మహిళా విశ్వవిద్యాలయంలో నిర్వహిస్తున్న సౌత్ జోన్ ఇంటర్ యూనివర్సిటీ టోర్నమెంట్‌లో పాల్గొననున్న విద్యార్థినులకు యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఎంపవర్ హర్ (మహిళా సాధికారత) సీఎస్‌ఆర్ యాక్టివిటీ కింద స్పోర్ట్స్ కిట్ల పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టారు. కార్యక్రమంలో శ్రీపద్మావతీ మహిళా యూనివర్సిటీ వీసీ డి.భారతి, ఫిజికల్ ఎడ్యుకేషన్ డీన్ సరోజిని, బ్రాంచ్ మేనేజర్ పుష్పాంజలి, ఎంపవర్ హర్ జోనల్ మెంబర్ సంకటి స్వాతి, రీజనల్ మెంబర్స్ నిహీలా, కె.స్వాతి తదితరులు పాల్గొన్నారు.

## వెంకటాచలపతికి డాక్టరేట్ ప్రదానం



**తిరుపతి సిటీ:** ఎస్వీయూ హిస్టరీ డిపార్ట్‌మెంట్‌కు చెందిన పరిశోధక విద్యార్థి మోదుపల్లి వెంకటాచలపతికి డాక్టరేట్ ప్రదానం చేసినట్లు కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్ దామ్లా నాయక్ తెలిపారు. ఆయన ప్రొఫెసర్ టి.నాగమ్మ పర్యవేక్షణలో ఇండస్ట్రీస్ ఇన్ ఆంధ్రా (1300ఏడీ-1600ఏడీ) అనే అంశంపై పరిశోధనా పత్రాలను సమర్పించారు. ఈ సందర్భంగా అధ్యాపకులు ఆయనకు అభినందనలు తెలిపారు.

## రెడ్ బకెట్ బిరియాని ప్రారంభం



**తిరుపతి కల్చరల్:** కరకంబాడి రోడ్డులోని లీలామహల్ సర్కిల్‌కు సమీపంలో ఎస్‌బీఐ పక్కన నూతనంగా ఏర్పాటు చేసిన రెడ్ బకెట్ బిరియానీ సెంటర్‌ను శుక్రవారం సాయంత్రం ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మేయర్ డాక్టర్ శిరీష, టౌన్ బ్యాంక్ చైర్మన్ కేతం జయచంద్రారెడ్డి హాజరై రెడ్ బిరియాని సెంటర్‌ను ప్రారంభించారు. రెడ్ బకెట్ బిరియాని సెంటర్ అధినేత పి.సురేష్‌రెడ్డి, జి.రవీంద్రారెడ్డి, వైఎస్‌ఆర్‌సీపీ నేతలు మాకిరెడ్డి పురుషోత్తంరెడ్డి, సదుం రమణారెడ్డి పాల్గొన్నారు.


## బావిలో గుర్తు తెలియని మృతదేహం

**రామచంద్రాపురం:** సీరామాపురం సమీపంలోని శ్రీ సిద్ధేశ్వర్ తీర్థ్ ఎదురుగా ఉన్న వ్యవసాయ బావిలో ఓ యువకుడి మృతదేహం లభ్యమైన సంఘటన శుక్రవారం చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల మేరకు బావిలో మృతదేహాన్ని స్థానికులు గుర్తించి పోలీసులకు సమాచారం అందించారు. దీంతో ఆర్సీపురం ఎస్ఐ గిరిబాబు సంఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాన్ని బావిలో నుంచి వెలికితీసి పోస్టుమార్టం నిమిత్తం పుత్తూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## టెండర్లు ఆహ్వానం


**తిరుపతి లీగల్:** తిరుపతి కోర్టు ఆవరణలోని క్యాంటీన్, జిరాక్స్ షాపుల నిర్వహణకు టెండర్లను పిలుస్తున్నట్టు తిరుపతి న్యాయవాదుల సంఘం ప్రధాన కార్యదర్శి మురళి శుక్రవారం మీడియాకు తెలిపారు. 2024 జనవరి 17 నుంచి 2025 జనవరి 16వ తేదీ వరకు క్యాంటీన్, జిరాక్స్ షాపుల నిర్వాహణకు 2024 జనవరి మూడో తేదీ నుంచి ఆరో తేదీ వరకు దరఖాస్తులను స్థానిక న్యాయవాదుల అసోసియేషన్ కార్యాలయంలో ఇవ్వనున్నట్టు ఆయన పేర్కొన్నారు.

# మృతుడి కుటుంబానికి పరామర్శ


వంశీ కుటుంబాన్ని పరామర్శిస్తున్న భూమన అభినయ్‌రెడ్డి

**తిరుపతి మంగళం:** 'మీ బిడ్డ లేడని దిగులుపడకు తల్లీ.. మీ బిడ్డగా మీకెప్పుడూ అండగా ఉంటా'అని తిరుపతి కార్పొరేషన్ డిప్యూటీ మేయర్ భూమన అభినయ్‌రెడ్డి పార్టీ కార్యకర్త వేణమ్మకు ధైర్యం చెప్పారు. తిరుపతి 21వ డివిజన్‌లోని పార్టీ కార్యకర్త వేణమ్మ కుమారుడు వంశీ ఇటీవల సీతమ్మ నగర్‌లో రోడ్డు ప్రమాదంలో మృతి చెందారు. విష యం తెలుసుకున్న భూమన అభినయ్‌రెడ్డి శుక్రవారం సీతమ్మనగర్‌లోని వేణమ్మ నివాసానికి వెళ్లి పరామర్శించారు. పరామర్శించిన వారిలో కార్పొరేటర్ రామస్వామి వెంకటేశ్వర్లు, క్లస్టర్ ఇన్‌చార్జ్ పడమటి కుమార్, నాయకులు వెంకటమునిరెడ్డి, అనీల్, తిమ్మారెడ్డి, మనోహర్‌రెడ్డి, రమేష్‌రెడ్డి, కిషోర్ పాల్గొన్నారు.

# ఎస్వీయూ వీసీకి సత్కారం


ఎస్వీయూ వీసీ శ్రీకాంత్‌రెడ్డికి సత్కారం


వీసీని సన్మానిస్తున్న వర్సిటీ పరిశోధక విద్యార్థులు

**తిరుపతి కల్చరల్:** ఎస్వీయూ వీసీగా నియమితులైన ప్రొఫెసర్ వి.శ్రీకాంత్‌రెడ్డిని అఫిలియేటెడ్ ప్రైవేట్ డిగ్రీ కాలేజ్ మేనేజ్‌మెంట్స్ అసోసియేషన్ నేతలు శుక్రవారం వీసీ చాంబర్‌లో ఆయనను కలిసి పుష్పగుచ్ఛాలు, శాలువాలతో ఘనంగా సత్కరించి అభినందించారు. అభినందించిన వారిలో అసోసియేషన్ అధ్యక్షుడు బి.శేషారెడ్డి, ప్రధాన కార్యదర్శి పట్నం సురేంద్రరెడ్డి, ఆర్సీ రెడ్డి, జ్ఞానశేఖర్‌రెడ్డి ఉన్నారు.

**పరిశోధక విద్యార్థులు**

**తిరుపతి సిటీ:** ఎస్వీయూ నూతన వీసీగా బాధ్యతలు చేపట్టిన వి.శ్రీకాంత్‌రెడ్డిని వర్సిటీ పరిశోధక విద్యార్థులు శుక్రవారం ఘనంగా సన్మానించారు. అనంతరం వారు మాట్లాడుతూ వీసీగా బాధ్యతలు చేపట్టిన శ్రీకాంత్‌రెడ్డికి వర్సిటీపై మంచి పట్టు ఉందని అందరినీ కలుపుకొని వర్సిటీ అభివృద్ధికి కృషి చేస్తారనే నమ్మకం ఉందన్నారు. డాక్టర్ హరికృష్ణ యాదవ్, డాక్టర్ జనార్థన్‌రెడ్డి, డాక్టర్ సుందర్‌రాజారెడ్డి, లోకనాథరెడ్డి, సిద్ధారెడ్డి, మౌలిరెడ్డి, పరిశోధక విద్యార్థులు పాల్గొన్నారు.